క్లుప్తంగా

శని త్రయోదశి పూజలు



శనీశ్వరుడుకి పూజలు చేస్తున్న అర్చకుడు

బొండపల్లి: శని త్రయోదశి నేపథ్యంలో దేవుప ల్లి గ్రామంలోని రాజరాజేశ్వరీదేవి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శనీశ్వరుడికి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పుట్టిన నక్ష త్రాల ప్రకారం తైలాభిషేకాలు చేశారు.

ఏపీ ఎన్జీఓ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి, ఎన్జీఓ సంఘ సభ్యులు

లక్కవరపుకోట: ఏపీ ఎన్జీఓ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మండల కేంద్రం లోని తన నివాసంలో శనివారం ఆవిష్కరిం చారు. ఎన్జీఓల సమస్యల పరిష్కారానికి కృ షి చేయాలని ఏపీ ఎన్జీఓ కొత్తవలస తాలూక అధ్యక్షుడు జె.వి.ప్రసాదరావు, సంఘ సభ్యు లు ఎమ్మెల్యేను కోరారు. సంఘం జనరల్ సెక్రటరీ డి.శ్రీనివాస్ అసోసియేట్ ప్రెసిడెంట్ రామలక్ష్మణ్, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు కె.వెంకటేశ్వరులు, జాయింట్ కార్యదర్శి భాగ్యలక్ష్మి, సభ్యులు వెంకటరమణ, సత్యా రావు, శంకరరావు, ప్రశాంతి, ప్రమీల తదిత రులు పాల్గొన్నారు.

ధ్యానం, యోగాతో ఆరోగ్యం



విద్యార్థులతో ధ్యానం చేయిస్తున్న కోటేశ్వరరావు

శృంగవరపుకోట: నిత్యం ధ్యానం, యోగాసా ధన చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండవ చ్చని స్థానిక మోక్షవిద్య యోగమందిర్ కార్యద ర్శి శీల కోటేశ్వరరావు అన్నారు. స్వామి వివే కానంద జయంతి వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని బర్మా కాలనీలో విద్యార్థులకు శనివారం స్వామి వివేకానంద జీవిత చరిత్ర ను వివరించారు. వివేకానంద జీవిత విశే షాలకు సంబంధించిన పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ధ్యానం వల్ల కలిగే ప్రయో జనాలను వివరించి, వారితో ధ్యానం చేయిం చారు. మోక్షవిద్య యోగమందిర్ సభ్యులు మాడెం పార్వతి, కర్రి లలిత, వార్డు మెంబర్ పి.సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

బొంతలకోటికి సన్మానం



ఉపాధ్యాయుడు బొంతలకోటిని సన్మా నిస్తున్న మాజీ ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గజపతినగరం: సంగీత సాహిత్య కళాబోధన తో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కించు కున్న స్థానిక ఉపాధ్యాయుడు బొంతల కోటి శంకరరావును మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య అభినందించారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఉపాధ్యాయుడిని శనివారం సన్మానించారు. ఈసందర్భంగా అప్పలన రసయ్య మాట్లాడుతూ జిల్లాలో వివిధ పాఠశాలల్లో పని చేసిన ఉపాధ్యా యుడు శంకరరావు ఎంతో మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దారన్నారు. ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, జెడ్పీటీసీ గార తవుడు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు వి.ము త్యాలనాయుడు, మండల సురేష్, బెల్లాన త్రినాథరావు, గేదెల జగదీశ్వరరావు, కర్రి రామునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

కిక్కిరిసిన సంత



పెదమానాపురం సంతలో పొట్టేళ్లు,నాటు కోళ్ల విక్రయాలు

దత్తిరాజేరు: మండలంలోని పెదమానాపురం లో శనివారం నిర్వహించిన వారపు సంత సం క్రాంతి శోభను సంతరించుకుంది.వివిధ ప్రాం తాల నుంచి తరలి వచ్చిన ప్రజలతో సంత ప్రదేశం కిక్కిరిసింది. ప్రజలు దుస్తులు, పిండి వంటలకు కావాల్సిన సామగ్రి, కుండలు, కోళ్లు, పొట్టేళ్లను కొనుగోలు చేసు కున్నారు. పండగకు మట్టి కుండల్లో పాలు పొంగించడం , వెదురు బుట్టల్లో దేవుడిని ఉంచడం చాలా కుటుంబాల్లో ఆనవాయితీగా వస్తోంది. ఈనేప థ్యంలో కుండలు, వెదురు బుట్టలు, ప్రమిద లు ఎక్కువగా అమ్ముడయ్యాయి. నాటు కోళ్లు, పొట్టేళ్ల విక్రయాలు కూడా భారీగానే జరిగాయి. నాటు కోళ్లు, పొట్టేళ్లకు ఇక్కడి సం త ప్రసిద్ధి కావడంతో విజయనగరం తగరపు వలస రామభద్రాపురం, బొబ్బిలి, గరివిడి, సాలూరు ప్రాంతాల నుంచి వీటిని కొనుగోలు చేసేందుకు అధిక సంఖ్యలో వచ్చారు. దీంతో కోళ్లు, పొట్టేళ్లకు డిమాండ్ పెరిగింది. కిలో కోడి రూ.600 నుంచి రూ.800 వరకు పలికింది.12 కిలోల పైబడి ఉన్న గొర్రె, మేక పోతులు రూ.10 వేల నుంచి రూ.15వేల వరకు అమ్మ కాలు జరిగాయి.

- మార్చి17 నుంచి 31వ తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు
- శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో అమలవు తున్న వంద రోజుల ప్రణాళిక
- ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్
- సెలవురోజుల్లో ప్రత్యేక తరగతులు
- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ
- మారిన సిలబస్, పరీక్ష విధానానికి అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేస్తున్న ఉపాధ్యాయులు

జిల్లాలో జెడ్పీ ఉన్నత పాఠశాలల సంఖ్య:	437
పరీక్షలకు హాజరు కానున్న ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్ల రెగ్యులర్ విద్యార్థుల సంఖ్య:	22,928
పరీక్షలకు హాజరు కానున్న ప్రైవేటు విద్యార్థుల సంఖ్య:	799
పరీక్ష కేంద్రాల సంఖ్య:	119



మెరకముడిదాం కేజీబీవీలో చదువుకుంటున్న విద్యార్థినులు (ఫైల్)

ఉత్తమ ఫలితాలకు.. పక్కా ప్రణాళిక



మెరకముడిదాం: ప్రతి విద్యార్థి ఉన్నత విద్యకు, వారి భవిష్యత్‌కు తొలిమెట్టు పదోతరగతి. ఏ విద్యా ర్థికైనా పదోతరగతి ఎంతో కీలకం. ఇక్కడ గట్టెక్కి తేనే ఉన్నత విద్య చది వే అవకాశం ఉంటుంది. ఇక్కడ ప్రతిభ చూపితే భవిష్యత్‌కు భరోసా గ్యారెం టీ ఉంటుంది. మార్చి 17వ తేదీ నుంచి 31వ తేదీ వరకు పబ్లిక్ పరీక్షల నిర్వహణకు షెడ్యూల్ ను రాష్ట్ర విద్యాశాఖ ఇటీవల విడుదల చేసింది. పరీక్ష లకు సమయం దగ్గరపడుతుండడంతో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఫలితా లు, మార్కులు, సాధించాలన్న ధృడ సంకల్పంతో ప్రభుత్వ పాఠశా లల విద్యార్థులను ఉపాధ్యాయులు సమాయత్తం చేస్తున్నారు. శతశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యం గా పాఠశాల విద్యాశాఖ ప్రారం భించిన 100 రోజుల ప్రణాళిక డిసెంబర్ 1 నుంచే అమలవుతోం ది. రోజూ ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 4గంటల నుంచి 5గంటల వరకు స్టడీ అవ ర్స్, సెలవు రోజుల్లో ప్రత్యేక తరగ తులు నిర్వహిస్తున్నారు. సిలబస్, పరీక్ష విధానం మారడంతో ఉపాధ్యాయులు మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. జిల్లాలో ని కొన్ని పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్ల కొరత ఉండడంతో సర్దుబాటు చేసి పాఠ్యాంశాలు బోధిస్తున్నారు. నిత్యం పబ్లిక్‌తర హాలో బ్లూప్రింట్ ఆధారంగా పరీక్షలు పెట్టి విద్యా ర్థుల్లో భయాన్ని తొలగిస్తున్నారు. ఈ పరీక్షల్లో తక్కువ మార్కులు సాధించిన విద్యార్థులపై ఉపా ధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారు. వారికోసం ప్రత్యేక తరగతుల నిర్వహిస్తున్నారు.

భయం వీడాలి



విద్యార్థులు పబ్లిక్ పరీక్ష లపై భయం వీడాలి. ఒక ప్రణాళికతో చదివితో భౌతిక శాస్త్రంలోనూ మంచి మార్కులు సాధించవచ్చు. ప్రధానంగా బాష్పీభవనం, మరుగుటకు బేధాలు, హ్రస్వదృష్టి, దీర్ఘదృష్టి లోపాల సవరణ, ఎండమావులు, ఇంద్రధ నస్సు ఏర్పడే విధానం, విద్యుత్ మోటారు, ఏసీ జనరేటర్, డీసీ జనరేటర్ పనిచేయు విధానం, క్వాంటం సంఖ్యలు, పౌలీ ఆఫ్‌బే, హుండ్ నియమాలు, నూతన ఆవర్తన పట్టిక నిర్మాణం, ఘన పదార్థపు విశిష్టోష్ణం కను గొనడం, గాజుల దిమ్మె, పట్టకం వక్రీభవన గుణకాలు, ఆమ్ల రసాయన చర్యలకు సంబం ధించిన ప్రయోగాలు, స్ఫటికజలం కృత్యం, ఆల్కహాల్, గ్లూకోజ్, ఆమ్లాలు, క్షారాలు, పర మాణు నిర్మాణం అంశాలను బాగా చదువు కోవాలి. తరచూ రివిజన్ చేస్తుండాలి.

– ముదునూరు రఘునాథరాజు, భౌతికశాస్త్రం ఉపాధ్యాయుడు, బిల్లలవలస హైస్కూల్, మెరకముడిదాం మండల

సులభంగా మార్కులు సాధించవచ్చు



సాంఘిక శాస్త్రంలో సులభంగా ఎక్కువ మార్కులు సాధించవచ్చు. చరిత్రను అర్థం చేసుకుని, రాజుల పాలన కాలాన్ని గుర్తుంచుకోవాలి. ప్రపంచ, దేశ చిత్రపటాలపై పట్టు సాధించాలి. మ్యాపుల్లో ప్రాంతాల గుర్తింపు ప్రశ్నలకు సమాదానం రాసేట ప్పుడు మ్యాపులో ప్రశ్న నంబర్ స్పష్టంగా రాయాలి. భారతదేశ భౌగోళిక స్వరూపా లు, పర్యావ రణ ఉద్యమాలు, నేలల రకాలు, వ్యవసాయ పద్ధతులు, చరిత్రలో జాతీయ ఉద్యమాలు, జాతీయాదాయం, తలసరి ఆదాయం, జలవనరులు, సంస్కృతి, ఆధునీకత, ప్రపంచీ కరణ వాటి పరిణామాలు, భారత ఆర్థిక వ్యవస్థ, రాజ్యాంగం మౌలిక లక్షణాలు వంటి అంశాలను బాగా చదవాలి.

– జి.పద్మ, సాంఘికశాస్త్ర ఉపాధ్యాయిని, గర్భాం హైస్కూల్, మెరకముడిదాం మండలం

పునశ్చరణ చేసుకోవాలి



భౌతిక, జీవ శాస్త్రాలకు ప్రశ్నాపత్రం ఒక్కటే అయినప్పటికీ జవాబు పత్రాలు వేరు, వేరుగా ఇస్తారు. మానవుడి శ్వాస ప్రక్రియ, ఆయుర్వేద మొక్కలు– ఉపయోగాలపై ప్రశ్నలు ఉంటాయి. అవయవ దానం, రక్తదానం, బాల్య వివాహాల నియంత్రణ, పర్యావరణానికి సంబంధించి నీటి సంరక్షణ, చెట్ల సంరక్షణ స్లోగన్స్, గుండె నిర్మాణం, ఫలదీకరణం విధానంపై ప్రశ్నలు వస్తాయి. పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు పాఠ్యాంశాలను పునశ్చరణ చేసుకోవాలి.

– ఎం.కల్యాణి, బయాలజీ టీచర్, బిల్లలవలస హైస్కూల్, మెరకముడిదాం మండలం

గణిత సూత్రాలపై పట్టు అవసరం



మ్యాథ్స్‌లో మంచి మార్కులు సాధించాలంటే గణిత సూత్రాలపై పట్టు అవసరం. విశ్లేషణాత్మకంగా రాయండి అనే ప్రశ్నకు సమాదానం సూత్రాలతో వివరించాల్సి ఉంటుం ది.సూత్రాలను బాగా నేర్చుకోవాలి. వాస్తవ సంఖ్యల నుంచి సమితి నిర్మా ణరూపం, రోస్టర్ రూపంలోకి మార్చడం వంటి అంశాలపై ప్రశ్నలు అడుగుతారు. నిష్పత్తుల సమస్యలు సాధించడం, ఘనపరిమాణం, అలాగే ఉపరితల వైశాల్యం కనుక్కోవడం, రేఖీయ సమీకరణాలను సాధించడం, అంకశ్రేణి, గుణశ్రేణి, సంఖ్యాశాస్త్రం నుంచి ప్రాథమిక సమస్య లపై ప్రశ్నలు ఇస్తారు.

– ముదుండి వెంకటేశ్వరరాజు, గణిత ఉపాధ్యాయుడు, బిల్లలవలస హైస్కూల్, మెరకముడిదాం మండలం

సాధన చేయాలి



తెలుగులో సులభంగా మార్కులు సాధించవచ్చు. పరిచిత పద్యాలకు సంబం ధించిన అంశాలపై పట్టు సాధించాలి. శతక మాధుర్యంలో పద్యాలకు భావాలు నేర్చుకోవాలి. రామాయణంలోని కాం డాలు (ప్రధాన అంశాలు), వ్యాసరూప ప్రశ్న లు, అపరిచిత గద్యాలు, విభాగంలో సంభాష ణ, ప్రకటన, కరపత్రం, గేయం, కవితల్లో ప్రశ్న లు వస్తుంటా యి. లఘు ప్రశ్నలైన కవి పరిచ యాలు, ప్రత్యక్ష దైవాలు, జలియన్ వాలాబాగ్, ప్రకృతి సందేశంలోని కథానిక, కథ ,వ్యాసాలపై సాధన చేయాలి. అలంకారాలను బాగా నేర్చు కోవాలి.

– బోనెల సూర్యనారాయణ, తెలుగు ఉపాధ్యాయుడు, బిల్లలవలస హైస్కూల్, మెరకముడిదాం మండలం

గ్రామర్ బాగా నేర్చుకోవాలి



ఇంగ్లిష్‌లో ఎక్కువ మార్కు లు సాధించేందుకు గ్రామ ర్, వకాబులరీ బాగా నేర్చు కోవాలి. దీంతో పాటు ప్రోస్, పోయిట్రీలను అర్థం చేసుకుంటే మంచి మార్కు లు సాధించవచ్చు. బార్, ట్రీ డయాగ్రామ్స్ ఎక్కువ నేర్చుకోవాలి. డైరీ ఎంట్రీ, పదస మూహ ప్రశ్నలపై దృష్టి సారించాలి. బయోగ్రా ఫికల్ స్కెచ్, ఇన్ఫర్మేషన్ ట్రాన్స్‌ఫర్ ప్రశ్నలు ఇస్తారు. డయాగ్రామ్ ఇచ్చి స్టేట్‌మెంట్ రాయడం అనే ప్రశ్న అడుగుతారు. యాక్టివ్, పాసివ్ వాయిస్‌ల నుంచి ఎక్కువగా స్టేట్‌మెం ట్ ప్రశ్నలు వస్తాయి. పాఠ్యపుస్తకంలోని 92వ పేజీ, 192వ పేజీల్లోని పదాలను చదవాలి.

– సత్తారు రమణ, ఇంగ్లిష్ టీచర్, గర్భాం హైస్కూల్, మెరకముడిదాం మండలం

ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి



హిందీపై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. వ్యాక రణ అంశాలు నిత్యం అభ్యాసం చేయాలి. పరిచ యాలు నేర్చుకోవాలి. గద్య భాగంలోని రచయితల పరిచయాలు సాధన చేయాలి. ఆధునిక పద్య భాగ సారాంశాలు తరచూ పునశ్చరణ చేసు కోవాలి. గద్యభాగ సారాంశాలు నేర్చుకోవాలి. పత్ర్ లేఖన్‌లో ఔప్రచారిక్ లేదా అనౌప్రచారిక్ పత్రాలలో ఏదో ఒకటి నేర్చుకుంటే మంచి మార్కులు సాధించవచ్చు.

– జి.బి.శ్రీనివాసరావు, హిందీ ఉపాధ్యాయుడు, గర్భాం హైస్కూల్, మెరకముడిదాం మండలం

అక్రమ నిర్మాణాలను నిలిపివేయండి



అక్రమ నిర్మాణాలను పరిశీలించి నిలిపివేయాలని ఆక్రమణదారులకు చెబుతున్న తహసీల్దార్ రాజారావు

చీపురుపల్లి: ఆర్అండ్‌బీ స్థలంలో అక్రమ కట్టడాలు నిలిపివేయాలని తహసీల్దార్ ఎస్.రాజారావు ఆదే శించారు. మండలంలోని పత్తి కాయవలస జంక్షన్ వద్ద ఆర్అండ్‌బీ స్థలంలో అక్రమంగా దుకాణాలు నిర్మిస్తుండడంపై 'ఆర్అండ్‌బీ స్థలం ఆక్రమణ' శీర్షికతో శుక్ర వారం సాక్షి పత్రికలో ప్రచురితమైన కథనానికి రెవెన్యూ, ఆర్అండ్‌బీ అధికారులు స్పం దించారు. ఆక్రమణలపై పత్తికాయవలస మాజీ సర్పంచ్ పట్టా ఎల్లయ్య రెవెన్యూ, ఆర్అండ్‌బి అధికారులకు ఫిర్యాదు కూడా చేశాడు. దీంతో తహ శీల్దార్ ఎస్.రాజారావు శుక్రవారం సాయంత్రం పత్తికాయవలస జంక్షన్‌లో అక్రమ కట్టడాలు జరు గుతున్న ప్రదేశానికి వెళ్లి పనులు నిలిపివేయాలని ఆదేశించారు. అయితే తహసీల్దార్ వెళ్లిపోయిన తర్వాత ఆక్రమణదారులు మళ్లీ పనులు ప్రారంభిం చడంతో గ్రామస్తుల సమాచారం మేరకు శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఆర్అండ్‌బీ ఏఈతో కలిసి అక్రమ కట్టడాలను శనివారం పరిశీలించారు. అధికారులు కొలతలు వేసి పూర్తి వివరాలు సేకరించారు. నిర్మా ణాలు ఆర్అండ్‌బీ స్థలంలోనే జరుగుతున్నాయని గుర్తించి, తక్షణమే పనులు నిలిపివేయాలని తహ సీల్దార్ ఆక్రమణదారులకు చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మాణాలు జరిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

చింతలపేటలో పారిశుద్ధ్య పనులు



వీధుల్లో బ్లీచింగ్ చల్లుతున్న పారిశుద్ధ్య కార్మికులు

గుర్ల: మండలంలోని చింతలపేటలో సర్పంచ్ పతివాడ భాస్కరరావు శనివారం పారిశుద్ధ్య పను లు చేయించారు. వీధి కాలువల్లో పేరుకు పోయిన పూడిక, చెత్తను పారిశుద్ధ్య కార్మికులు తొలగిం చారు. వీధుల్లో బ్లీచింగ్ చల్లారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

వేపాడ: మండలంలో కొత్తబొద్దాం జంక్షన్ వద్ద శని వారం రాత్రి పీడీఎస్ బియ్యం పట్టుబడినట్లు సీఎ స్‌డీటీ రామకృష్ణ తెలిపారు. ఇందుకు సంబంధించి సీఎస్‌డీటీ అందించిన వివరాలు ఇలా వున్నాయి. విజిలెన్స్ సీఐ బి.సింహాచలం అందిన సమాచారం మేరకు విజిలెన్స్ సీఐతో పాటు సీఎస్‌డీటీ దాడులు నిర్వహించారు. కొత్త బొద్దాం నుంచి తరలించేం దుకు టాటా ఏసీలో సిద్ధంగా వున్న 1189 కేజీలు పీడీఎస్ బియ్యం పట్టుకున్నట్లు చెప్పారు. పట్టుబ డిన బియ్యాన్ని బొద్దాం–2 డీలరుకు అప్పగించి వ్యాన్‌ను, పట్టుబడిన వ్యక్తిని వల్లంపూడి పోలీసుస్టే షన్‌కు అప్పగించి 6ఏ కేసు నమోదు చేసినట్లు సీఎ స్‌డీటీ తెలిపారు.



కొత్తబొద్దాంలో పట్టుబడిన బియ్యం వ్యాన్

సరదాల సంక్రాంతి..



చీపురుపల్లి: సాంప్రదాయ వస్త్రధారణలో కళాశాల విద్యార్థినులు

చీపురుపల్లి: స్థానిక శ్రీనివాస జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ ఏ.డి.ఎన్.ఎస్.వి.ప్రసాద్ ఆధ్వర్యం లో సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వ హించారు. విద్యార్థులు, అధ్యాపకులు సాంప్ర దాయ దుస్తులతో సంబరాల్లో సందడి చేశారు. ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు నగదు బహు మతులు అందజేశారు. భోగి మంట వేసి, నృ త్యాలు చేశారు. భోగి మంట చుట్టూ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. విద్యార్థులకు ఉపాధ్యాయు లు సంక్రాంతి విశిష్టతను వివరించారు.



చీపురుపల్లి: శ్రీనివాస జూనియర్ కళాశాలలో వేసిన భోగి మంట వద్ద అధ్యాపకులు

అంబరాన్నంటిన సంబరాలు

వేపాడ: స్థానిక శ్రీ విక్టరీ హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నం టాయి. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో వేడు కలకు హాజరయ్యారు. రంగురంగులతో సంక్రాంతి ముగ్గులు వేసి వాటి మధ్య గొబ్బెమ్మలు పెట్టారు.



చీపురుపల్లి: విద్యార్థినిలు వేసిన ముగ్గులు



వేపాడ: సంబరాలకు సాంప్రదాయ వస్త్రధారణలో హాజరైన విక్టరీ హైస్కూల్ విద్యార్థినులు

క్షయ నిర్ధారణకు 85 మందికి ఎక్స్‌–రే

వేపాడ: మండలంలోని శింగరాయి ఆరోగ్య ఉపకేం ద్రంలో వేపాడ పీహెచ్‌సీ వైద్యాధికారి ధరణి ఆధ్వ ర్యంలో 85 మందికి శనివారం క్షయ వ్యాధి నిర్ధార ణ పరీక్షలు చేశారు. ఆస్పత్రి సీహెచ్‌ఓ ఆంజనేయు లు మాట్లాడుతూ జాతీయ క్షయ నిర్మూలన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రజలకు క్షయపై అవగాహన కల్పిస్తుండడంతో పాటు వ్యాధి నిర్ధార ణ పరీక్షలు చేస్తున్నామని చెప్పారు.మరో నాలుగు రోజుల పాటు శింగరాయి సచివాలయం పరిధిలో ఎక్స్‌–రేలు తీస్తామన్నారు. వ్యాధి లక్షణాలున్న వారు వచ్చి ఎక్స్‌–రే తీయించుకోవచ్చని చెప్పారు. ఎంఎల్‌హెచ్‌పీ పార్థసారథి, హెల్త్ సూపర్‌వైజర్‌లు జి.వి.ఎస్.ఎన్.మూర్తి, వెంకటరమణ, హెల్త్ అసి స్టెంట్ సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




వృద్ధుడికి ఎక్స్‌–రే తీస్తున్న వైద్య సిబ్బంది

గిరిజనుల భూసమస్యలను పరిష్కరించాలి

వేపాడ: మండలంలోని కరకవలస పంచాయతీ శివారు గిరిశిఖర మారిక గ్రామ రెవెన్యూ పరిధిలో గిరిజనులు సాగు చేసుకుంటున్న జిరాయితీ భూములకు సంబంధించిన సమస్యలను రెవెన్యూ అధికారులు తక్షణం పరిష్కరించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ కోరారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ ఇటీవల మారికలో నిర్వహిం చిన రెవెన్యూ సదస్సులో సమస్యను తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లామని చెప్పారు. మారిక గ్రామా నికి చెందిన ఇద్దరు వ్యక్తుల భూములను అనంత గిరి, దేవరాపల్లి మండలాలకు చెందిన వ్యక్తుల పేరిట ఆన్‌లైన్‌లో నమోదు చేశారని ఆరోపిం చారు. ప్రస్తుతం ఆ భూములను గిరిజనులు సాగు చేసుకుంటున్నారని, కానీ రికార్డుల్లో వేరే వారి పేర్లు ఉన్నాయన్నారు. సమస్యలను మండల అధికారులు జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. మారిక గ్రామానికి చెందిన గిరిజన నాయకులు పాల్గొ న్నారు.

రాయితీలను సద్వినియోగం చేసుకోండి

వేపాడ: ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను రైతు లు, పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి సూచించారు. మండ లంలోని సోంపు రంలో గోకులం షెడ్‌ను శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ మండలంలో జాతీయ ఉపాధి హామీ పథ కంలో భాగంగా పాడిరైతులకు 121 గోకులం షెడ్లు మంజూరు చేశామని చెప్పారు. అలాగే ఆంధ్రప్రదేశ్ మైక్రోఇరిగేషన్ ప్రాజెక్టు(ఏపీఎంఐపీ) ద్వారా 90శాతం రాయితీపై రైతులకు తుంపర,బిందు సేద్యం పరికరాలు అందిస్తున్నామని, వ్యవసాయ మోటార్లు ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండల నోడల్ అధికారి పి.ఎస్.వి.లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ సూర్య నారాయణ, ఏపీఓ ఆదిలక్ష్మి, నాయకులు ఒబ్బిన సత్యనారాయణ, రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



వేపాడ: సోంపురంలో గోకులం షెడ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి

పాడితో అదనపు ఆదాయం

దత్తిరాజేరు: రైతులు వ్యవసాయంతో పాటు పాడిప శువుల పెంపకం చేపట్టడం ద్వారా అదనపు ఆదాయం ఆర్జించవచ్చని ఎంపీడీఓ రాజేంద్రప్ర సాద్ అన్నారు. షికారుగంజి,గడసాం గ్రామాల్లో ఉపాధి నిధులతో పాడిరైతులు నిర్మించుకున్న గోకు లం షెడ్లను ఏపీఓ అప్పలనాయుడుతో కలిసి శనివారం ప్రారంభించారు. గ్రామ పెద్దలు మజ్జి మహేష్,ఇజ్జిరోతు అప్పలనాయుడు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

లక్కవరపుకోట: అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక స్తోమత సహకరించక కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకోలేని వారికి సీఎం సహాయనిధి ద్వారా ప్రభుత్వం సాయం అందిస్తోందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి చెప్పారు. ఎస్.కోట నియోజకవర్గంలోని ఎల్.కోట, కొత్తవలస,ఎస్.కోట మం డలాలకు చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.6.60లక్షలు మం జూరయ్యాయి. సంబంధిత చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే లలితకుమారి ఎల్.కోటలోని తన నివాసంలో శనివారం అందజేశారు. టీడీపీ నాయకుడు కోళ్ల రామ్‌ప్రసాద్, మాజీ జెడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, తదితరులు పాల్గొ న్నారు.

హైవే పక్కన వాహనాలు నిలిపితే చర్యలు

బొండపల్లి: మండల పరిధిలోని జాతీయ రహదారి–26 పక్కన ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ యు.మహేష్ శనివారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. హైవేను ఆనుకుని ఉన్న దాబాలు, హోటళ్ల పక్కన భారీ వాహనాలు, లారీను నిలపకుండా, రోడ్డుకు దూరంగా నిలపాలని సూచించారు. ఇష్టారీతిగా రోడ్డుపై వాహనాలను నిలిపివేస్తుం డడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, వాహనచోదకు లు ఈ విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు.